# ఈ జీవితానికి ఇదే శిక్ష

బూర్గుల శ్రీనాథశర్మ

ప్రశాంత్ తింటూ వుంటే ఎదురుగా కూర్చుంది జయంతి. ఆమె ముందు టీ కెటిల్ చేతిలో గ్లాసు ఉన్నాయి. స్కూలు ఉన్న రోజుల్లో ఉదయం టిఫెన్ చేసి, బాక్స్‌లో మరింత నింపుకొని వెళ్ళిపోతాడు. స్కూలు లేకుంటే టిఫిన్ చేయడానికి ముప్పతిప్పలు పెడతాడు.

భర్త విశ్వనాథం నాగార్జునసాగర్‌లో పని చేస్తాడు. రెండు వారాలకో, మూడు వారాలకో ఓసారి వచ్చి పోతాడు. ఇక్కడ హైద్రాబాదులో జయంతి ప్రశాంత్‌నీ, మూడేళ్ళ కూతురు దివ్య చూసు కుంటూ వుంటుంది. నిజానికి విశ్వనాథం సంసార మంతా తమ పని చేసే చోటికే మార్చుకోవచ్చు. కాని జయంతికి దూరంగా, ప్రశాంతంగా వుండా లన్న నెపంతో ఒక్కడే అక్కడ వుండిపోయాడు. నెల వెచ్చాలకి సరిపోను డబ్బులు ఇస్తాడు జయంతికి. భర్తకి తన సంగతి బాగా తెలిసిన జయంతి భర్త నిర్ణయానికి మౌనంగానే అంగీకారం తెలిపింది. రెండేళ్ళుగా ఇద్దరు విడిపోయి వుంటున్నారు ఎవరికి వారు.

ప్రశాంత్‌కి తొమ్మిదేళ్ళున్నాయి. తనకు తానే పెద్దవాడిలా ఊహించుకుంటాడు. నిజానికి ప్రశాంత్‌కి తెలివి, గ్రహింపు వయసుకన్నా కొంచెం ఎక్కువే! తొమ్మిదేళ్ళే అయినా దానికి రెట్టింపు వ్యవహార జ్ఞానం వుంది.

"మమ్మీ ఫాదర్ ఏ పని చేస్తుంటాడు?" అడిగాడు మధ్యలో తినడం ఆపేసి.

జయంతి చురుగ్గా చూస్తూ అంది.

"మీ ఫాదర్ ఏం పని చేస్తాడో నీకు తెలియదు?"

ప్రశాంత్ ఆలోచిస్తూ వుండిపోయాడు కొద్ది సేపు. జయంతి ప్రశాంత్‌ని చూస్తూ వుంటే అతడిలో చిదంబరం కనిపించాడు. ఎప్పుడో తనకింకా పెళ్ళికాని సమయంలో పరిచయ మయ్యాడు చిదంబరం.

తమ కుటుంబం అన్నానికి కూడా కటకట పడుతున్న రోజుల్లో... ఓ రోజు తన ఇంటికి వచ్చాడు చిదంబరం.

జయంతి ఆలోచనలని తెగ్గొడుతూ ప్రశాంత్ అడిగాడు.

"నేను అడుగుతున్నది ఫాదర్ గురించి. డాడీ గురించి కాదు!" అతడి దృష్టి ఫాదర్ వేరు, డాడీ వేరు.

"ఇలాగే మాట్లాడుతూ కూర్చుంటే స్కూలుకి లేటైపోతుంది. త్వరగా తయారవు!" అంటూ విసుక్కుంది. ఆ విసుక్కోవడం సవతి తల్లి తనకు పుట్టని కొడుకుపై విసుక్కున్నట్లుగా వుంది.

"నా చిన్నప్పటి ఫాదర్ గురించి నేనడిగింది!" బ్యాగులో పుస్తకాలు సర్దుకుంటూ అన్నాడు ప్రశాంత్ చాలా మామూలుగా.

ఆ మాటకి జయంతి మొహం తెల్లగా పాలిపోతుంది. వీడికింత తెలివి ఎక్కడ్నించి వచ్చిందా అనుకుంటూ ఆశ్చర్యపోయింది.

"ప్రశాంత్ విశ్వనాథం కొడుకు కాదు!" అని మనసు గుర్తు చేసింది. వాడికి నిజమైన తండ్రిని నేను కాను అన్న నిజాన్ని వాడి ముందు దాచడానికి ప్రయత్నం చేయకు. ఇప్పుడంటే పిల్లవాడు. పెద్దయ్యాక నిజం తెలుసుకుంటే నిన్నూ, నన్ను ఇద్దర్నీ అసహ్యించుకుంటాడు!" అని ఎన్నోసార్లు విశ్వనాథం భార్యకు చెప్పాడు. అయినా జయంతి ఆ నిజాన్ని దాచి వుంచింది.

ప్రశాంత్ చిన్న బుర్రకి ఆ విషయం ఎలా తెలిసిందే అన్నది మాత్రం జీవితాంతం జయంతికి ఆశ్చర్యంగానే మిగిలిపోయింది.

ప్రశాంత్ మొహం విసుగ్గా పెట్టాడు. కను బొమ్మలు రెండూ వంపులు తిరిగాయి. "ఇంకా చెప్పవేమిటి జవాబు?" అన్నట్లుగా వుంది అతడి చూపు.

ప్రశాంత్ జుట్టు సరిచేస్తూ "మీ నాన్న విజయవాడలో వుంటున్నాడు. బిల్డింగులు కట్టే కంట్రాక్టరు!" అంది.

"విజయవాడలో వుంటాడా?" అన్నాడు సాలోచనగా ప్రశాంత్. అతడి బుర్రలో ఏదో విషయం తళుక్కున మెరిసింది. బ్యాగు భుజానికి తగిలించుకు స్కూలుకి వెళ్ళిపోయాడు.

● ● ● ●

అప్పటికింకా జయంతి లంగా ఓణీలే వేస్తోంది. పద్దెనిమిదేళ్ళొచ్చినా తల్లి పెళ్ళి ప్రయత్నాలేమీ చేయలేదు. తండ్రి నాలుగు సంవత్సరాల క్రితమే అన్ని బంధాలను తెంచుకొని పలాయనం చిత్తగించాడు. తినడానికే ఏమీ లేనపుడు జయంతి పెళ్ళెలా అవుతుంది?

రెండ్రోజులుగా పొయ్యిలో పిల్లి లేవలేదు. ఇంట్లో వున్న మూడు ప్రాణాలూ నీళ్ళతో కడుపులు



"వయసుతో పాటు పెరిగిన అందాలను దాచలేని కొంగు ఏపుగా పెరిగిన వక్షోజాలను ఆకుచాటు పిందెలలా చూపిస్తుంటే చిదంబరం కనురెప్పలు కొట్టుకోవడం మానేశాయి. కదలి వస్తున్న అజంతా శిల్పంలా తోచిన జయంతిని చిదంబరం ఎందుకు వదేలేశాడు? తొమ్మిదేళ్ళ ప్రశాంత్ డాడీకి, ఫాదర్‌కి మధ్య చాలా భేదం ఉందని ఎలా తెలుసుకున్నాడు. జయంతి జీవితం అందానికి శాపంగా ఎందుకు మారిపోయింది"

నింపుకుంటున్నాయి. సరిగ్గా ఆ సమయంలో ఊడిపడ్డాడు చిదంబరం!

చిదంబరానికి ఇరవై నాలుగేళ్ళు. మేస్త్రీ పని నేర్చుకుని అప్పుడప్పుడే స్వంతంగా ఇళ్ళు కట్టించే ప్రయత్నాలు చేస్తున్నాడు. జయంతికి తల్లికి దూరపు చుట్టం.

అరగంట సేపు బీరకాయ పీచులాంటి సంబంధాలను కలిపి తనుక వాళ్ళేమవుతారో



వివరించాక జయంతి తల్లికి కళ్ళు కొంచెం పెద్దవయ్యాయి.

"అలాగా నాయన! ఇప్పుడేం చేస్తున్నావ్? ఈ వూరికే ఏ పని మీద వచ్చావ్?" అంటూ ప్రశ్నించింది నెమ్మదిగా.

"ఇళ్లు కట్టిస్తాను అత్తయ్యా! ఈ ఊళ్ళోనే రెండు ఇళ్లు కట్టించే పని దొరికింది. ఆర్నెల్ల దాకా ఈ ఊర్లోనే వుండాల్సి వస్తుంది" అంటూ ఇంకే మేమో చెబుతున్న వాడల్లా టక్కున ఆగిపో యాడు.

లోపలి నుండి జయంతి గ్లాసులో నీళ్ళతో బయట కు వచ్చింది. చిదంబరం కంటికి జయంతి రంభలా, ఊర్వశిలా కనబడింది. తన దగ్గరిగే నడిచి వస్తున్న అజం తా శిల్పంలా తోచింది.

తిండి సరిగా లేక బక్క చిక్కిన ఆమె సన్నటి నడుము అతడిలో ఆశలను రేపింది. వయసుతో పాటు పెరిగిన అందాలను పూర్తిగా దాచలేని కొంగు ఏపుగా పెరిగిన వక్షోజాలను ఆకు చాటు పిందెలలా చూపెడు తూంటే చిదంబరం కనురెప్పలు కొట్టుకోవడం మా నేశాయి. ఎత్తుకు తగ్గ పొడవు లేని లంగా పిక్కల పైకి వెళ్ళిపోయి తెల్లటి పాదాలను చూపిస్తూంటే వళ్ళు జల దరించకుండా వుండలేకపోయింది చిదంబరానికి. సి గ్గూ, లజ్జా వదిలి ఆబగా చూస్తున్న చిదంబరాన్ని లోలో పల అసహ్యించు కుంటూ గ్లాసు అందించింది జయంతి

మైకం నింపుకున్న కళ్ళు ఎదురుగా ఏముందన్న ధ్యాస కూడా లేకుండా చేశాయి. గ్లాసు అందు కుంటూ జయంతి చేతి వ్రేళ్ళ స్పర్శ ఎలా వుంటుందో రుచి చూశాడు. మనిషి రక్తాన్ని చవి చూసిన పులిలా వున్నా డు చిదంబరం ఆ సమయంలో. నిజానికి అతడిలో కామ పిశాచి కొలువైవుంది. ఈడు వచ్చిన కన్నెపిల్లలకెందరి కో కన్నెరికం చేసిన అనుభవం వుంది అతడికి. వృత్తి కూడా దోహం చేయడంతో అతడి కోరిక హాయిగా తీరుతోంది. ఇప్పుడు జయంతి కూడా అతని కంటికి కన్నెరికం కాని అమ్మాయిలా కనిపిస్తోంది. ఆమె అసహ్యం ంగా చూసిన చూపుల్లో "నాకు కన్నెరికం చేయవా?" అన్న అర్థాన్ని తనకి అన్వయించుకున్నాడు చిదం బరం.

జయంతి లోపలికి వెళ్ళిపోయాక వాళ్ళ ఇంటి పరిస్థి తి ఏమిటో ఒక్క నిముషంలో అర్థం చేసుకున్నాడు. దరిద్రంతో తాండవిస్తున్నారు అనుకున్నాడు దానికి అ నుగుణంగా ఓ ప్లాను సిద్ధం చేసుకున్నాడు.

"అత్తయ్యా! ఈ రోజుకి ఇక్కడే వుండి పోతాను ఈ వూరు కొత్త. ఈ ఒక్క రోజుకి నాకు భోజనం పెట్టండి. ఊరికే మాత్రం కాదు. ఇదిగో ఈ యాభై వుంచండి. సొంత ఇంట్లో భోజనం చేసి ఎన్నాళ్ళయిం దో! మిమ్మల్ని చూస్తుంటే, ఈ ఇంటిని, వాతావరణా న్ని చూస్తుంటే నా సొంత ఇంట్లో వున్నట్లుగానే వుంది

" అంటూ జయంతి తల్లి వారిస్తున్నా వినకుండా యాభై రూపాయలు
చేతిలో పెట్టి మధ్యాహ్నం వస్తాను!" అంటూ వెళ్ళిపోయాడు.

● ● ● ●

చిదంబరం ఏ మంత్రం వేశాడో గానీ జయంతి అతడు చెప్పినట్లుగా వినేది. మొదటిరోజే అతడి పక్కలో కొచ్చింది.

"ఇంత అందాన్ని నీలోదాచుకుని అడవిలో చందమామలా ఉండిపోతే ఎలా జయంతి. అందానికి వన్నెలు పెట్టుకో! నీ వయస్సు తాపాన్ని తగ్గించుకో. మాగిన పండును తినకుండా వుంచితే ఏమవుతుంది? మురిగి పోతుంది. నీవూ అంతే! అందాలను పంచి అనుభవాన్ని పెంపుకో!" అంటూ భగవద్గీతలో అర్జునుడికి శ్రీ కృష్ణుడు గీతోపదేశం చేసినట్లు చిదంబరం జయంతికి ఎన్నో నూరి పోశాడు.

మొదటి రాత్రే జయంతికి కన్నెరికం చేసేశాడు చిదంబరం.

నిన్నే పెళ్ళి చేసుకుంటాను అని చెప్పి ఆర్నెల్లు వాళ్ళింట్లోనే ఉండి జయంతి అందాన్ని పూర్తిగా తన సొంతం చేసుకున్నాడు. ఊళ్ళో తన పని పూర్తికాగానే ఓ రోజు మాయమయ్యాడు. అంతే! ఆ రోజు నుండి జయంతి దాదాపు పిచ్చిదే అయింది. దానికి తోడు చిదంబరం పుణ్యమా అని గర్భంలో పిండం కూడా పెరుగుతోంది.

జరిగింది తెలిశాక జయంతి తల్లి అగ్గిలా మారిపోయింది కూతురి మీద. ఓనాడు తానే అగ్నికి ఆహుతి అయిపోయింది.

పెరుగుతున్న పొట్టను చేత్తో పట్టుకుని హైద్రాబాద్ చేరుకుంది జయంతి. అక్కడే విశ్వనాధం పరిచయం మయ్యాడు.

రెణ్నెల్ల తర్వాత జయంతి ప్రశాంత్‌ని కన్నది. విశ్వనాధం దగ్గరే వుండి పోయింది. నా అన్నవాళ్ళెవరూ లేని విశ్వనాధం జయంతి అందంగా ఉన్నన్నాళ్ళూ ఆమె శరీరంతో ఇష్టపూర్తిగానే ఆడుకున్నా, అందం తరిగిపోగానే మరో అమ్మాయిని మోసుకుని నాగార్జునసాగర్‌కి ఉద్యోగం మార్పించుకుని అక్కడే వుండిపోయాడు.

విశ్వనాధానికి పుట్టిన దివ్యను, ప్రశాంత్‌ను చూసుకుంటూ జయంతి హైద్రాబాద్‌లో వుంటుంది. అందానికి కాలం చెల్లిన జయంతిలో ఏదో తెలియని పశ్చాత్తాపం మనసుని పొడుస్తూనే వుంది.

● ● ● ●

"ప్రశాంత్!" లేపింది టీచర్ నిర్మల. చెప్పేది రాసుకోకుండా మవునంగా వుండిపోయిన ప్రశాంత్ టీచర్ పిలుపుకి ఉలిక్కిపడ్డాడు. "ఏమిటి ఆలోచన? చెప్పేది రాసుకోకుండా?" కోపం, విసుగు ఆమె కంఠంలో వినిపించాయి.

## సల్మాన్ తాపత్రయం

ఇటీవల ఒక షూటింగ్‌లో అమృతాసింగ్‌ని ఆనందపరచాలని చెప్పి సల్మాన్‌ఖాన్ దెబ్బ తిన్నాడు. ట్రెయినింగ్ పొందిన చిరుతపులిని ఎక్కి తమాషా చెయ్యాలనుకున్న సల్మాన్ చివరికి ఛాతిపై అది కొట్టిన దెబ్బకు డాక్టర్ దగ్గరికి పోవాల్సివచ్చింది.

"మా నాన్న విజయవాడలో కంట్రాక్టర్ పని చేస్తాడు టీచర్!" అన్నాడు ప్రశాంత్ అన్యమనస్కంగా.

ప్రశాంత్ విషయం నిర్మల టీచర్‌కి తెలుసు. ఆ బడిలో చేర్పించిన రోజే జయంతి ప్రశాంత్ గురించిన విషయాలన్నీ చెప్పింది.

"అయితే ఏమిటి?" మరింత విసుక్కుంది నిర్మల పాఠం మధ్యలో డిస్టర్బ్ చేశాడన్న కోపం ఆమెలో పెరిగిపోయింది.

"నేను మా నాన్న దగ్గరికి వెళ్ళిపోవాలి! మా నాన్నను చూడాలి!" అన్నాడు దృఢంగా.

"వెళుదువుగానీ, మొదలు చెప్పింది రాసుకో!"

తప్పదన్నట్లుగా రాసుకున్నాడు ప్రశాంత్. అతడి మనసంతా విజయవాడకు వెళ్ళి తండ్రిని చూడాలన్న నిర్ణయంతో ఉడికి పోతోంది. మధ్యాహ్నం లంచ్ సమయంలో తినడానికి మనస్కరించలేదు. బ్యాగు స్కూల్లోనే వదిలేసి స్కూలు నుండి బయటికి వెళ్ళిపోయాడు.

మళ్లీ స్కూలు మొదలవగానే క్లాసులోకి వెళ్ళి చూసింది నిర్మల. ప్రశాంత్ లేడు. ఆమెకు అనుమానంగానే వుంది.

వెంటనే పోలీస్ రిపోర్ట్ ఇప్పించి, జయంతి ఇంటికి ఆయాను పంపింది.

ఆదరా బాదరాగా వచ్చింది జయంతి.

అప్పటికే ప్రశాంత్ విజయవాడ వెళ్ళే రైలెక్కాడు సికింద్రాబాదులో. చిదంబరం గుర్తొచ్చి జయంతి మనసు క్షణం సేపు అతడి గురించి ఆలోచించింది.

విశ్వనాధంతో పెళ్ళయిన ఆర్నెల్లకు కాబోలు! చిదంబరం ఓ రోజు అడ్రసు ఎలా తెలుసుకున్నాడో! నేరుగా విశ్వనాధం ఇంటికి వచ్చాడు. అతను వచ్చిన సమయానికి విశ్వనాధం లేడు.

"మళ్ళీ ఎందుకు వచ్చావ్? చేసిన నిర్వాకం చాలక! వెళ్ళిపో! ఇక్కడే వుంటే నా బ్రతుకు మళ్ళీ బుగ్గిపాలవుతుంది. వెళ్ళిపో చిదంబరం. నాకు మళ్ళీ కనిపించకు!" అంటూ ఏడ్చేసింది.

"అది కాదు జయంతి. నేను చెప్పేది విను నిన్ను నిజంగానే పెళ్ళి చేసుకుంటాను. నన్ను నమ్ము!" అంటూ ఇంకేదో చెప్పబోయేంతలో అనుకోకుండా విశ్వనాధం వచ్చాడు.

ఇంట్లో మరో మగాడిని చూసి అతడి శరీరం కోపంతో ఊగిపోయింది. నానా తిట్లూ తిట్టి చిదంబరాన్ని బయటికి గెంటేశాడు.

మర్నాడే వెళ్ళి పోయాడు నాగార్జునసాగర్. అప్పటికి జయంతి కడుపులో దివ్య పెరుగుతూ వుంది.

● ● ● ●

విజయవాడలో చిదంబరం పేరు కంట్రాక్టరుగా గుర్తింపు వచ్చింది. ప్రశాంత్ వాళ్ళని వీళ్ళని అడుక్కుంటూ చిదంబరం పని చేసే సూర్యారావు పేటకు చేరుకున్నాడు.

ప్రశాంత్‌ను చూడగానే చిదంబరం చలించి పోయాడు. అతడు అదృష్టమేమో గాని పెళ్ళయి ఆరేళ్ళయినా పిల్లలు పుట్టలేదు. ఇక పుట్టరని డాక్టర్లు తేల్చేశారు.

ఆశాకిరణంగా కనిపించాడు అతనికి ప్రశాంత్. తన కన్న కొడుకు.

మర్నాడు ఉదయం జయంతి దివ్యను ఎత్తుకొని వచ్చింది చిదంబరం దగ్గరికి.

తల్లిని చూడగానే తండ్రి పక్కకు చేరిపోయాడు ప్రశాంత్. "నాన్నా! నేను అమ్మ దగ్గరికి వెళ్ళను. నీ దగ్గరే వుంటాను. నన్ను అమ్మ వెంట పొమ్మని చెప్పకు డాడీ. అమ్మను వెళ్ళిపొమ్మని చెప్పుడాడీ!" అంటూ ఏడుపు లంకించుకున్నాడు ప్రశాంత్.

జయంతిని చూశాడు చిదంబరం ఆశ్చర్యంగా.

జయంతి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

"వాడు నీ కొడుకే చిదంబరం! వాడు నీ కొడుకే! ఇన్నాళ్ళూ వాడు మానసికంగా తండ్రి గురించి బాధపడుతున్నాడు. వాడికి ఎలా తెలిసిందో నిజం? నాలుగేళ్ళుగా నన్ను అడిగి ప్రాణాలు తోడేస్తున్నాడు!" అంది జయంతి కళ్ళు తుడుచు కుంటూ.

ప్రశాంత్‌ని అక్కున చేర్చుకుంటూ "బాబూ ఆమె నీ అమ్మ కదా! అలా అంటావేం?" అని చిదంబరం అంటే, ప్రశాంత్ జయంతిని అనుమానంగా చూశాడు.

"బాబూ! నీ నాన్న దగ్గరే ఉండు. నేను వెళ్ళిపోతాను. ఒక్కసారి ఇలారా కన్నా?" అంటూ ఏడుస్తూ ప్రాధేయపడింది వెళ్ళమన్నట్లు చూశాడు చిదంబరం.

భయం భయంగా కదిలాడు ముందుకి ప్రశాంత్.

గభాలున అందుకుని తనివి తీరా తన ఎదకి హత్తుకుని, తనువెల్లా ముద్దాడి వదిలేసింది జయంతి

"ఇక వెళ్తాను!" అన్నట్లు లేచి నిశ్శబ్దంగా బయటికి వచ్చింది జయంతి దివ్యను ఎత్తుకుని.

వెళ్ళిపోతున్న జయంతికి కన్నీటి వీడ్కోలు ఇచ్చాడు చిదంబరం. ప్రశాంత్‌కి మాత్రం స్వేచ్ఛ దొరికిన పక్షిలా ఉంది జయంతి వెళ్ళిపోతుంటే.

●